విపిన.మూర్తి



# అనగనగా ఒక దేశం

**అనగనగా ఒకదేశం! ఆ దేశానికోరాజు! ఆ రాజుకి అయిదుగురు పెళ్ళాలు! వాళ్ళకి ఏడుగురు కొడుకులు! ఏడుగురూ చదువు** సంధ్యలు నేర్చారు! రాజో సాయంకాలం వేళ కొడుకుల్ని సమావేశ పరిచాడు.

"నేను ముసలి వాణ్ణయి పోతున్నాను. యీ దేశం చాలా పెద్దది. ప్రజలు మంచి వాళ్ళు! వీళ్ళందరినీ కూడగట్టుకొని నా తరవాత యీ రాజ్యాన్ని పరిపాలించాలి! నాకులా సుఖంగా జీవించాలి మీరు ..."

ఆగి అందరి వయిపూ చూసాడు. అందరి ముఖాల్లోనూ ఆతృత, కనబరుస్తున్న భక్తి! కనబరచకపోయినా కనపడుతున్న భయం!

"— అందుకు నేను మీలో ఒకణ్ణి ఎన్నుకోవాలి. మీలో ఎవరీ పదవికి అర్హులో నిర్ణయించాలి. దీనికే పరీక్షలూ అవసరం లేదు. మీ అంతట మీరు మీకు గల అర్హతలు తెల్పుకోండి! వారంరోజుల్లో నాకు తెలియబరచండి..."

రాకుమారులు తండ్రికి నమస్కరించి విడిపోయారు.

* * *

వారం రోజులతర్వాత పెద్ద కొడుకు తండ్రిని కలిసాడు.

"నేను అర్హుణ్ని"

"ఎందువల్ల?"

"నాతల్లిది గొప్పకులం! నా బలగం యీ దేశంలో హెచ్చు!"

"అంతేనా?"

"వయసులో పెద్దవాణ్ని! యీ దేశం ప్రాచీన గౌరవం ప్రతిష్టా కాపాడగలవాణ్ని. ప్రజలకు మనజాతిగూర్చి దాని తరతరాల విఖ్యాతిగూర్చి ప్రబోధించగలను!"

"అయితే...?"

"ప్రజలకు కులం యిష్టం! జాతి పట్ల గౌరవం! వాళ్ళు కలుస్తారు. నాకు బాసటగా నిలుస్తారు. నాకు దయచేసి రాజ్యాన్నివ్వండి నాన్నగారూ!"

తండ్రి నవ్వాడు. ఆప్యాయంగా చూసాడు.

"మిగిలిన వాళ్ళను రానీ!"

* * *

"నీ అర్హత లేమిటయ్యా!" మరో కొడుకుని తండ్రి అడిగాడు.

"నీకు కొడుకునవటమే...!"

"అంటే...?"

"నీవు మహారాజువి! ఖజానాగలవాడివి! నీ దగ్గరున్న సైనికులకీ పరిపాలిస్తున్న ప్రజలకి అందుబాటులో లేని డబ్బు నీకుంది. ఆ డబ్బుతో ప్రజలను నీ చేతిలో కీలుబొమ్మలు చేసుకోగలవు!"

"కావచ్చు...?

నాకు డబ్బు విలువ తెలుసు! నీకు కొడుకుననటం అర్హత కాదా?"

'కాకపోవటమేం...!"

మనలాగే ఖజానాలు చాలామందికున్నాయి. వాళ్ళచుట్టూ మూగి దయకోసం ఏడిసే వాళ్ళు తక్కువలేరు. ఖజానాలవాళ్ళ మధ్య నేను పోటీ ఏర్పరుస్తాను. పోటీవల్ల ధరలు తగ్గుతాయి. ప్రజలు నన్ను నెత్తిమీదపెట్టుకుంటారు...."

"మంచి ఆలోచన!"

"అయితే నాన్నగారూ' నాకు పదవిస్తారా?"

"చూద్దాం!"

"నీ అభిప్రాయం?"

మూడో కొడుకు కండలు పొంగించి తండ్రికి


## ఆకర్షణీయమైన బహుమతులు పొందండి!

## (ప్రవేశ రుసుము లేదు)

నమూనా మొత్తం: 24

| | | |
|---|---|---|
| 7 | 6 | 11 |
| 12 | 8 | 4 |
| 5 | 10 | 9 |

ప్రథమ బహుమతి: వాచీలు, కెమెరాలు, టేప్‌రికార్డర్, రికార్డు ప్లేయర్స్, జపాను మోడల్ ట్రాన్సిస్టర్ మొదలైనటువంటివాటిలో ఏదో ఒకటి–కన్సొలేషన్ బహుమతి: అమ్మకపు ధరకు అమెరికన్ డిజైన్ చీరలు విక్రయ పచార పథకం.

ప్రథమ బహుమతి: ఇంకే సమాధానానికి సపోని ప్రత్యేక సరైన సమాధానానికి ఇవ్వబడుతుంది. అటువంటి ఇతర సమాధానాలకు కన్సోలేషన్ బహుమతులు ఇవ్వబడతాయి. ప్రొమోటర్లదే తుది నిర్ణయం, చట్టబద్ధం. తగవులు ఢిల్లీ పరిధిలోనే.

*ముగింపు తేదీ:* **20-6-1977.**

ఇచ్చిన నమూనా ప్రకారం ఒక తెల్ల కాగితంపైని 9 ఖాళీ గళ్ళను గీయండి. 6 (ఆరు) నుండి 14 (పద్నాలుగు) వరకు అంకెలను ఉపయోగిస్తు అడ్డంగా, నిలువుగా, మూలగా ఎటునుంచి కూడినా 30 (ముప్పై) వచ్చేటట్టు వేయండి. ఒక అంకెను ఒకసారే ఉపయోగి చాలి. ఫలితాలు పకటించిన వెటనే పోస్టేజి, ప్యాకింగ్ మొ॥ ఖర్చులు చెల్లించవలసినదిగా విజేతలకు తెలియజేయబడుతుంది సూచన లేఖలో వివరించబడిన విధానం ప్రకారం బహుమతులు పంచబడతాయి. ఒక కుటుంబం ఒకే ప్రవేశమునకు అర్హులు.

**GREEN TRADERS**

**Upkar Marg, Shakkarpur, DELHI-110051**

చూపాడు.

"బలం! బలమున్నవాడిదే రాజ్యం"

"నీకున్న బలమేంటి?"

"శరీరం... మెదడు..."

అర్ధంకానట్టు చూసాడు తండ్రి.

"యింత పెద్దదేశాన్ని పరిపాలించటానిక్కావల్సిన మెదడుంది. యీ ప్రజలకు క్రమశిక్షణ నేర్పటానికి సైన్యంఉంది సైన్యాన్ని చేతుల్లో ఉంచుకుంటాను. ఎదురుతిరిగిన ప్రతి వెధవనూ అణిచేస్తాను."

"బాగుంది..."

"గొర్రెలమందలాంటిజనం! యిష్టం వచ్చినట్లు మాట్లాడనీకూడదు."

"సైన్యం బలమైనశక్తి. దానిపై ఆధారపడుతూ ఎట్లా అదుపులో ఉంచుతావు...?"

కొడుకు ఆలోచించి అన్నాడు.

"ఎలాంటి జంతువయినా మానవుడి మెదడు ముందు బలాదూర్! మచ్చిక చేసుకోటంలోనే ఉంది గొప్పతనం!"

"ఎలా?"

"కుక్కకి మాంసం ముక్క అలవాటు చేస్తే ఏంచేస్తుంది! సైన్యానికి యుద్ధం అలవాటు చేస్తాను. ఖాళీ ఉండకుండా చేస్తాను, పశుబలంతో తీర్చుకోగల సమస్తవాంఛల పట్లా దాహం కలిగిస్తాను"

తెలివయిన పద్ధతి!"

"నాన్నగారూ! నా పట్టాభిషేకం ఎప్పుడు?"

"తొందరపడకు బాబూ!"

నాలుగో రాణికి కవలలు! యిద్దరూ కలిసే తండ్రి దగ్గరకు వచ్చారు.

"ఏమయ్యా యిద్దరూ కలిసేవచ్చారు ?"

"యిద్దరం కలిసే ప్రజలను చూశాం రాజా!" పెద్దవాడన్నాడు.


## వచ్చేవారం

- నిత్యజీవితంలో పేకాట
  పడుగుపేకగా అల్లుకుపోయిందా?
  (విశేష రచన) — ఆర్టీ. చలం
- ఆ ఆడది (కథ) కమలాదాస్ — అనువాదం : నిర్మలానంద
- కనువిప్పు (కథ) — మనోహరాదేవి
- అమ్మ కొడుకు (కథ) — ఆదారి వెంకటరమణ
- ఫలాహారం! — కస్తూరి
- సావేరి • రాజు—పేద • అనంతం
- కమలాదాస్ మనసులోమాట • సినీతంత్ర

ఇంకా యితర ఆకర్షణలు

''అదేంటా పిలుపు?''

''అలా పిలవాలని పుస్తకాలలో ఉందయ్యా!''

''ఏ పుస్తకాలు?''

''యిరుగుదేశం పుస్తకాలు! పొరుగుదేశం పుస్తకాలు,''

''అందులో ఏం చూసారయ్యా?''

''మాకి రాజ్య పాలనార్హత ఉందో లేదో చూసాం!'

'కనిపించిందా!'

''ఆహా! అది మా మంచి మనసు. ఎన్నో రకాల బాధలలో నలిగిపోతున్న అపార ప్రజావీకంమీద అంతులేని మమ తుంది...''

''అదిఒక అర్హతకాదా మహారాజా! నిస్వార్ధంగా ప్రజల కోసం ఏంచేయటానికయినా సిద్ధంగా ఉన్నవాళ్ళం...''

'మీ కింత ప్రేమ ఎలా ఏర్పడింది...''

'ప్రజలు సుఖంగా ఉన్న దేశాలుచూసాం! ఆ దేశ నాయకులు జనంలోంచి వచ్చినవాళ్ళు. ప్రజలను ప్రేమించగలవాళ్ళు. వాళ్ళలాగే ప్రజలను ప్రేమిస్తాం! వాళ్ళను అనుసరించి ప్రజల ఆశలను నెరవేరుస్తాం!''

'' ప్రజలను సుఖపెడతామంటారు... ''

''అవునండీ! మాకు రాజ్యాన్నివ్వరూ!'

''యివ్వకపోతే ప్రజలు సుఖపడరని కూడా అంటారా?''

''ఖచ్చితంగాను...'' రెండోవాడు

'యివ్వకపోతే...?

''ప్రజలను నా వయిపు తిప్పుకుంటాను. వాళ్ళు నా మాటలని నమ్ముతారు. సుఖ పడాలని వుంటుందిగా! అందువల్ల నేను రాజునవుతాను. కాలేకపోయినా ప్రజలగూర్చి వాళ్ళ దయనీయస్థితిగూర్చి జాలిపడతాను. వాళ్ళకు మేలుచేసే ఎవరినయినా సమర్ధిస్తాను. వీలును బట్టి సహకరిస్తాను.' అన్నాడు పెద్దవాడు.

'యిరుగు దేశం పద్ధతి నువు మర్చిపోయావు. పోరాటం వల్లనైనా ప్రజలు సుఖపడేలా చేయటానికి-మనం పదవిలోకి రావాలి అలా పుస్తకాల్లో చదువుకున్నాం గుర్తు లేదా?'' రెండోవాడు.

'''పొరుగు' దేశం మాటేమిటి? ప్రజలు సుఖపడటమే మనకు ముఖ్యం. వీలయినంత వరకూ 'పోరాటం' లేకుండానే మనం పదవిలోకి రావాలి ''

''వీలంటే...? ప్రజలు వాళ్ళ అవసరాల కోసం లేస్తారు! మనం వాళ్ళకు నాయకులం కావాలి...''

''నీ పద్ధతీ, విధానమూతప్పు...కావలిస్తే పొరుగుదేశం పుస్తకాలు చదువు! వాళ్ళ సలహా సహాయం తీసుకో...!''

''నీ విధానం ద్రోహబుద్ధితో కూడుకుంది యిది ప్రజాద్రోహం...కావలిస్తే యిరుగు దేశం పుస్తకాలు చదువు...!'

''నీ వల్లే ప్రజలు పిచ్చి ఆవేశాలకు లోనవుతారు...''

నీ వల్లే ప్రజలు మోసపోతారు.''

''నీది తప్పుమార్గం--దుందుడుకుతనం''

'నీవు ద్రోహివి''

"ఆగండయ్యా! ఆగండి: మీరిద్దరూ నాదగ్గర కెందుకు వచ్చారు'' తండ్రి

''మీ రాజ్యం యిస్తారేమోనని'' యిద్దరూ కలిసే అన్నారు.

''వీడిద్రోహం బట్ట బయలు చేస్తాను' రెండోవాడు.

''నేను ఆగను! పొరుగుదేశీయులతో వీళ్ళమీద ఫిర్యాదు చేస్తాను''

"నేను...వీణ్ని 'నేను...వీణ్ని''

ఒకళ్ళనొకళ్ళు తిట్టుకుంటూ విడిపోయారు

* * *

"యింత రాజ్యాన్నీ పరిపాలించటానికి తగిన అర్హత నాకూ ఉందని నిర్ధారించుకున్నాను, కానీ నాన్నగారూ..." అయిదో రాణీ కొడుకు.

"చెప్పు నాయనా? చెప్పు"

"యీ దేశం చాలా పెద్దది"

"అవును!"

"అనేక జాతులూ...అనేక ప్రాంతాలూ ఉన్నాయి..."

"అవును!"

"రకరకాల సంస్కృతులున్నాయి. ఏ ప్రాంతానికా ప్రాంతమే ఒక రాజ్యమయితే...ఎవరికి వారే రాజులం కావచ్చు! నాన్నగారూ ! నా కళ్ళముందు స్వేచ్ఛగా ఎగిరే నా జండా కనిపిస్తోంది"

"దేశాన్ని విడదీయాలంటావు"

"అనటంకాదు ఎప్పటి కయినా విడిపోక తప్పదంటాను. ఎన్నో ఎక్కువ తక్కువలూ; పరిపాలించటంలో అవకతవకలూ యీ దేశాన్ని విడదీసేస్తాయి."

"బాగుంది..."

"మిగిలినవాళ్ళు విడిపోయినా మానినా మా అమ్మ తెచ్చుకున్న పరగణాకు నన్ను రాజును చేయండి నాన్నగారూ!"

* * *

ఆఖరు రాణీ కొడుకు వినయంగా నమస్కరించాడు.

"నాకు మూడే మూడు విషయాలు తెలుసు...అదే నా అర్హత"

" ? ? "

"పాలించవలసిన మేమందరం రాజకుమారులం" రెండవది ... మాకు అనేక రకాల అభిప్రాయాలున్నాయి. యింక మూడు...అయినా మేమందరం రాకుమారులం...!"

* * *

ఏడోవాడు తన వారసుడని రాజు ప్రకటించాడు. *

# రచయితలకు...

వస్తువైవిధ్యం, జీవిత వాస్తవాల చిత్రీకరణ, శిల్ప చమత్కారం వున్న కథలు 'ప్రజాతంత్ర' కి పంపించండి. ప్రచురించబడిన ప్రతి కథకూ యాభై రూపాయలు పారితోషికం యిస్తున్నాం.

— ఎడిటర్.